

250 మంది భారతీయులు వెనక్కి

అక్రమ వలసదారులపై ట్రంప్ ఉక్కుపాదం

టెక్సాస్ నుంచి అమృత్‌సర్‌కు తొలి ఫ్లైట్

సుమారు 18 వేల మందిని భారత్‌కు పంపనున్న అమెరికా

› 7


# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA




ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు నేడే

బరిలో 699 మంది అభ్యర్థులు

హ్యాట్రిక్ గెలుపుపై ఆప్ కన్ను

25 ఏండ్ల తర్వాత ఢిల్లీలో పాగాకు బీజేపీ ప్రయత్నాలు

ఉనికి కోసం కాంగ్రెస్ పాట్లు

› 7


బుధవారం WEDNESDAY 5.2.2025 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4+8 పేజీల నిపుణ ప్రత్యేక అనుబంధం Pages: 12+4+8 Pages NIPUNA supplement | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 241 ‖ వెల (Price) రూ.6.50

భీష్మాష్టమి

బుధవారం, సూర్యోదయం: 6-47, సూర్యాస్తమయం: 6-13. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం శిశిర రుతువు మాఘ మాసం శుక్ల పక్షం తిథి: అష్టమి రాత్రి 12-36 వరకు. నక్షత్రం: భరణి రాత్రి 8-33 వరకు. వర్జ్యం: ఉదయం 6-54 నుంచి ఉదయం 8-25 వరకు. రాహుకాలం: పగలు 12-30 నుంచి పగలు 1-55 వరకు. దుర్ముహూర్తం: పగలు 12-07 నుంచి పగలు 12-52 వరకు. అమృతకాలం: సాయంత్రం 4-00 నుంచి సాయంత్రం 5-31 వరకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


కులగణన, బీసీ కమిషన్ నివేదిక ఆధారంగా అధికారంలోకి వచ్చిన 6 నెలల్లోపే బీసీ రిజర్వేషన్లు పెంచుతాం. స్థానిక సంస్థల్లో ప్రస్తుతమున్న 23 శాతం రిజర్వేషన్లను 42 శాతానికి పెంచి 23,973 మంది బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పిస్తాం. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల ఉప వర్గీకరణను అమలు చేస్తాం.

*- అసెంబ్లీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఘనత వహించిన కాంగ్రెస్ ఇచ్చిన హామీ ఇది!*

బీసీ రిజర్వేషన్ల పెంపుపై అసెంబ్లీలో తీర్మానం చేసి, కేంద్రానికి పంపిస్తాం.. ఒప్పుకొంటే అమలు చేస్తాం. లేదంటే పార్టీ పరంగా రిజర్వేషన్లు కల్పిస్తాం.

*- కులగణన నివేదికపై మంగళవారం నిర్వహించిన 'ప్రత్యేక అసెంబ్లీ' సాక్షిగా కాంగ్రెస్ సర్కార్ చేసిన ప్రకటన ఇది!*

# బీసీ కోటా



## భగ్గుమన్న బీసీలు

కులగణన పేరుతో బీసీల సంఖ్యను తక్కువ చేసి చూపించిన ప్రభుత్వ నివేదికపై బీసీ సంఘాలు భగ్గుమన్నాయి. బీసీల భవితవ్యాన్ని నిర్దేశించే, కోటాను నిర్ణయించే నివేదికను తప్పుల తడకగా ఎలా రూపొందిస్తారని మండిపడ్డాయి. మంగళవారం బీసీ సంక్షేమసంఘం ఆధ్వర్యంలో బేగంపేటలో నిర్వహించిన సదస్సులో కులగణన నివేదిక ప్రతులను చింపివేస్తున్న బీసీ నేతలు, సామాజికవేత్తలు.

› 2

# ఓవర్ టు ఢిల్లీ!

## 42% రిజర్వేషన్ల బంతిని కేంద్రం కోర్టులోకి నెట్టి చేతులు దులుపుకొన్న కాంగ్రెస్ సర్కార్

### కేంద్రం ఆమోదిస్తేనే అమలు.. లేదంటే పార్టీ పరంగా వాటాకు సిద్ధమన్న రేవంత్

### కామారెడ్డి డిక్లరేషన్‌కు పాతరేసి కాంగ్రెస్ కొత్తపాట .. మండిపడుతున్న విపక్షాలు

- 42 శాతం బీసీ కోటాకు ఎన్నికల్లో కాంగ్రెస్ హామీ
- ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం సమ్మతించాలని మెలిక
- ఎంపీ ఎన్నికలకు ముందు కులగణనపై హడావుడి
- రాజ్యాంగ సవరణతోనే సాధ్యమని మాట మార్పు
- ఒడిశా బాటలోనే ముందుకు సాగుతున్న వైనం
- ఆ చర్యలను ముందే చెప్పిన 'నమస్తే తెలంగాణ'
- అసెంబ్లీ వేదికగా కాంగ్రెస్‌ను నిలదీసిన బీఆర్ఎస్
- ఫార్మాట్ మార్చి రీసర్వే చేయాల్సిందేనన్న తలసాని
- ప్రభుత్వ తీరును నిరసిస్తూ బీఆర్ఎస్ వాకౌట్
- బీసీ గణన వెనుక కాంగ్రెస్ కుట్ర :మధుసూదనాచారి
- బీసీ, ఎస్సీ, ఎస్టీ జనాభా తగ్గిందెలా?: కవిత

హైదరాబాద్, ఫిబ్రవరి4 (నమస్తే తెలంగాణ): అనుకున్నట్టే అయింది.. బహుజనులను మోసం చేస్తూ కాంగ్రెస్ ఆడుతున్న నాటకం అసెంబ్లీ సాక్షిగా బట్టబయలైంది. 'హస్తం' గారడీతో పాటు న్యాయపరమైన అంశాల నేపథ్యంలో స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇక అందని ద్రాక్షగానే మిగలనున్నది. ఎప్పటిలాగే ఇచ్చిన మాటపై నాలుక మడతేసే కాంగ్రెస్ పార్టీ, బీసీలకు ఇచ్చిన ఈ వాగ్దానాన్ని సైతం అటకెక్కించేందుకు సిద్ధమైంది. 14 నెలలుగా బీసీలకు ఆశపెట్టి ఇప్పుడు ప్లేటు ఫిరాయించింది! రాజ్యాంగబద్ధంగా రిజర్వేషన్లు కల్పిస్తామని ప్రగల్భాలు పలికి, ఆడంబరంగా హామీలు గుప్పించి ఇప్పుడు నాలుకమడతేసింది. 'కేంద్రం ఒప్పుకొంటేనే' అంటూ మెలిక పెట్టింది. లేదంటే పార్టీ పరంగానే 42 శాతం రిజర్వేషన్లు › 2వ పేజీలో

అనుకున్నంతా అయ్యింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ కోటా అమలుకు సంబంధించి కాంగ్రెస్ నాటకం బట్టబయలైంది. చిత్తశుద్ధితో అమలుకు ప్రయత్నించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కోటా బంతిని కేంద్రం కోర్టులోకి విసిరేసింది. నివేదిక తప్పులతడకగా ఉన్నదంటూ విమర్శలు వస్తున్నా అసంపూర్ణ నివేదికను ఆగమేఘాలపై అసెంబ్లీలో పెట్టడం, సభ ప్రారంభంలోనే తాను ప్రిపేర్ అయ్యి రాలేదని చెప్పడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వ చిత్తశుద్ధి ఏమిటో తేటతెల్లమైంది. కులగణనపై కేంద్రానికి నివేదించడం, కేంద్ర ప్రభుత్వం ఆమోదించకపోతే దానిపై నెపం నెట్టేసి తప్పించుకునే యోచనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నట్టు బీసీ నేతలు విమర్శిస్తున్నారు.

న్యాయపరమైన అవరోధాల్ని అధిగమించి 42శాతం కోటా కోసం కేంద్రంపై ఒత్తిడి తెస్తే తప్ప అమలు సాధ్యం కాదు. కేంద్రం మెడలు వంచి, రాజ్యాంగ సవరణ చేయించాలంటే రాష్ట్రంలోని అన్ని పక్షాలను కలుపుకొని పోవాల్సి ఉంటుంది. ఆ మేరకు బీజేపీపై ఒత్తిడి పెంచాల్సి ఉంటుంది. కానీ అందుకు భిన్నంగా కాంగ్రెస్ అడుగులు ఉన్నాయి. సర్వే నిర్వహణ, నివేదిక తయారీ, అసెంబ్లీలో చర్చ.. ఈ ప్రక్రియలన్నింటిలోనూ కాంగ్రెస్ ప్రభుత్వం తూతూమంత్రంగా వ్యవహరిస్తున్నది. బీసీలకు తానేదో న్యాయం చేస్తానని ఇన్నాళ్లూ చెప్తూ వచ్చిన బీజేపీ ఇప్పుడు తన చిత్తశుద్ధిని చాటుకోగలదా? కేంద్రంపై ఒత్తిడి తెచ్చే పరిస్థితిలో కాంగ్రెస్ ఉన్నదా? ఇప్పుడిది మిలియన్ డాలర్ల ప్రశ్న. కాంగ్రెస్-బీజేపీ ఒకరిపై ఒకరు నెపాన్ని నెట్టుకుంటూ కావాలని చేసే కాలయాపనతో బీసీలను రాజకీయ పావులుగా ఇరుపార్టీలు వాడుకునేలా కనిపిస్తున్నాయని సామాజిక వేత్తలు, బీసీ నేతలు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.



## కులగణన తప్పల తడక

42% కోటా, బీసీలకు సబ్‌ప్లాన్ ఊసేలేదు › 2

బిల్లు పెట్టి, చట్టబద్ధత కల్పిస్తారేమో అనుకున్నం

నివేదికను కాంగ్రెస్ ఎమ్మెల్సీయే తగలబెట్టమన్నడు

సమగ్ర కుటుంబ సర్వేలో 1.85 కోట్లు ఉన్న రాష్ట్ర జనాభా ఇప్పుడు 1.64 కోట్లకు ఎలా తగ్గింది?

అసెంబ్లీలో కులగణనపై చర్చ సందర్భంగా కేటీఆర్



ఇంటింటి సర్వే నివేదికను మంగళవారం అసెంబ్లీలో ప్రవేశపెడుతున్న ముఖ్యమంత్రి రేవంత్

## మేమింకా ప్రిపేర్ కాలేదు సార్!

అసెంబ్లీ ప్రారంభం కాగానే ప్రభుత్వం ప్రకటన

మినిట్స్, నోట్స్ ఇంకా ప్రిపేర్ కాలేదని వెల్లడి

సభ ప్రారంభమైన రెండు నిమిషాలకే వాయిదా

ఇంకెప్పుడు ప్రిపేర్‌అవుతరు?.. నిలదీసిన హరీశ్

మధ్యాహ్నం 2.20 గంటలకు తిరిగి ప్రారంభం

కులగణనపై విస్తృత చర్చకు సిద్ధంకాని సర్కార్

సభ నిర్వహణపై సొంతపార్టీ సభ్యుల అసహనం

హైదరాబాద్, ఫిబ్రవరి 4 (నమస్తే తెలంగాణ): శాసనసభ సాక్షిగా కాంగ్రెస్ పార్టీ డొల్లతనం మరోసారి బయటపడింది. ఎప్పటిలానే ఎలాంటి ప్రిపరేషన్ లేకుండానే సభకు వచ్చి మరోసారి నవ్వులపాలైంది. అత్యంత ముఖ్యమైన బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణ కోసం ప్రత్యేకంగా శాసనసభ సమావేశాలు నిర్వహిస్తున్నట్టు ప్రభుత్వం కొన్ని రోజులుగా హడావుడి చేసిన సంగతి తెలిసిందే. మంగళవారం ఉదయం 10 గంటలకు క్యాబినెట్ సమావేశం ఉంటుందని, కులగణన సర్వే, ఎస్సీ వర్గీకరణకు ఆమోదం తెలుపుతామని, వెంటనే 11 గంటలకు సభ ప్రారంభమవుతుందని చెప్పుకొచ్చింది. దీంతో ప్రతిపక్ష › 2వ పేజీలో

## సమగ్ర కుటుంబ సర్వే డాటా డిలీట్

2014 నివేదిక ఎక్కడుందోనన్న సీఎం

ఆయన వ్యాఖ్యల తర్వాత కొద్దిసేపటికే వెబ్‌సైట్లో నుంచి సర్వే వివరాల తొలగింపు › 2

## ఇంటింటి సర్వే పక్కనబెట్టి ఎస్సీ వర్గీకరణ

- ఉమ్మడి రాష్ట్రపు లెక్కల ఆధారంగా సిఫారసులు
- మూడు క్యాటగిరీలుగా 59 ఉపకులాల విభజన
- క్రీమీలేయర్ సిఫారసును తిరస్కరించిన ప్రభుత్వం
- ఏకసభ్య కమిషన్ నివేదికపై సర్వత్రా విమర్శలు
- రేవంత్ సర్కారు తీరుపై దళిత సంఘాల నిప్పులు
- సిఫారసుల అమలును వ్యతిరేకిస్తున్నం: బీఎంఐ
- మొదటినుంచీ వర్గీకరణకు మద్దతిచ్చాం: కేటీఆర్

**......: మూడు గ్రూపులుగా ఎస్సీ వర్గీకరణ :.......**

**గ్రూప్-1 | 15 కులాలు | 1%**

బావూరి, బేడా (బుడ్గ) జంగం, చచాటి, డక్కల్- డొక్కల్వార్, జగ్గలి, కొలుపులవాండ్లు-పంబాడ-పంబండ-పంబాలా, మాంగ్, మాంగ్ గరోడి, మన్నే, ముష్టి, మాతంగి, మెహతర్, ముండాల, సంబన్, సప్రు.

**గ్రూప్-2 | 18 కులాలు | 9%**

అరుంధతీయ, బండ్ల, చమర్- మోచి- ముచి- చమర్-రవిదాస్, చమర్-రోహిదాస్, చంబర్, చండాల, దండాసి, డోమ్- డోంబారా- పైడి- పానో, ఎల్లమ్మల్వార్- ఎల్లమ్మలవాండ్లు, గోదారి, జాంబువులు, మాదిగ, మాదిగదాసు- మష్టీన్, పామిడి, పంచమ-పరియ, సమగర, సిందోళ్లు (చిందోళ్లు), యాటల, వల్లువన్.

**గ్రూప్-3 | 26 కులాలు | 5%**

ఆది ఆంధ్ర, ఆది ద్రావిడ, అనాముక్, ఆరె మాల, ఆర్య మాల, బారికి, బ్యాగరి, చలవాడి, డోర్, ఘాసి, హడ్డి, రెల్లి, దాచండి, గోసంగి, హోలేయా, హోలేయ దాసరి, మాదాసి కురువ, మాదరి కురువ, మహర్, మాల, మాల అయ్యవార్, మాల దాసరి, మాలదాసు, మాల హన్నయ్, మాలజంగం, మాల మస్తీ, మాలసాలె, నేతకాని, మాల సన్యాసి, మిత అయ్యల్వార్, పాకి, మోటీ, తోటి, రెల్లి.

హైదరాబాద్, ఫిబ్రవరి4 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలోని షెడ్యూల్డు కులాల వర్గీకరణ విషయంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం మాట తప్పింది. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో రాష్ట్రంలో ఎస్సీల వివరాలను సమగ్రంగా సేకరించి వర్గీకరణ ప్రక్రియను చేపడతామని పేర్కొన్న సర్కారు పాత లెక్కలపైనే ఆధారపడటంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రాష్ట్రంలో ఇటీవల ఇంటింటి సర్వే నిర్వహించిన ప్రభుత్వం ఆ వివరాలను మంగళవారం అసెంబ్లీలో వెల్లడించినప్పటికీ › 5వ పేజీలో



## బీఆర్ఎస్ విప్‌ల నియామకం

శాసనమండలి విప్‌గా సత్యవతి రాథోడ్

అసెంబ్లీలో కేపీ వివేకానందగౌడ్ › 2











జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రానికి చెందిన రైతు పిట్టల లింగన్న భార్య లక్ష్మిని ఓదార్చుతున్న బీఆర్ఎస్ రైతు అధ్యయన కమిటీ చైర్మన్ నిరంజన్‌రెడ్డి, కొప్పుల ఈశ్వర్, రసమయి బాలకిషన్

# ధైర్యం కోల్పోవద్దు

తల్లుల కన్నీళ్లను పసిబిడ్డలు తుడిచే దుస్థితి రావడం దయనీయం

రోజుకో రైతు ఆత్మహత్య చేసుకుంటుంటే సీఎం, మంత్రులు ఏం చేస్తున్నరు?

కలిసికట్టుగా కొట్లాడి సర్కార్ మెడలు వంచుదాం: మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి

జగిత్యాల జిల్లాలో పిట్టల లింగన్న కుటుంబాన్ని పరామర్శించిన రైతు కమిటీ

జగిత్యాల, ఫిబ్రవరి 4(నమస్తే తెలంగాణ)/ఇబ్రహీంపట్నం: రాష్ట్రంలో రైతన్నలు ధైర్యం కోల్పోవద్దని, ప్రభుత్వంతో కొట్లాడి, మెడలు వంచి సౌకర్యాలను సాధించుకుందామని బీఆర్ఎస్ రైతు ఆత్మహత్యల అధ్యయన కమిటీ చైర్మన్, వ్యవసాయ శాఖ మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి పిలుపునిచ్చారు. రుణమాఫీ కాలేదన్న ఆవేదనతో ఇటీవల ఆత్మహత్య చేసుకున్న జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నంకు చెందిన పిట్టల లింగన్న అలియాస్ తోకల లింగన్న కుటుంబసభ్యులను అధ్యయన కమిటీ సభ్యులు మంగళవారం పరామర్శించారు. భర్తను కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న లక్ష్మిని ఓదార్చారు. అనంతరం రైతులతో అధ్యయన కమిటీ సమావేశమైంది. ఈ సందర్భంగా నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ.. రైతు లు ఆత్మహత్యలకు పాల్పడటం అత్యంత హృదయ విదారకమని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి › 10వ పేజీలో

## మరో రైతు ఆత్మహత్య

పత్తి దిగుబడి రాక మనస్తాపం

ఆర్థిక ఇబ్బందులతో బలవన్మరణం › 10

ఆసిఫాబాద్ జిల్లా బొందగూడలో విషాదం

**ఇప్పటికి రాలిన మట్టిపూలు 416**



చారకొండలో తమ ఇంటిని కూల్చొద్దని వేడుకుంటున్న చిన్నారిని బలవంతంగా తరలిస్తున్న పోలీసులు

# గూడు చిదిమిన బుల్డోజర్

చారకొండలో 29 నివాసాల తొలగింపు

బైపాస్ రోడ్డు కోసం బలవంతంగా కూల్చివేత

బాధితులు అడ్డుకున్నా కనికరించని అధికారులు

పిల్లలను సైతం అదుపులోకి తీసుకున్న పోలీసులు

కల్వకుర్తి, ఫిబ్రవరి 4 : చడీచప్పుడు లేకుండా పోలీసుల బందోబస్తు మధ్య చారకొండలోకి వచ్చిన బుల్డోజర్లు పేదల ఇండ్లపై పడ్డాయి. నివాసం ఉంటున్న వారు తేరుకొని ఏం జరుగుతుందని బయటకు వచ్చి చూస్తే.. బుల్డోజర్లు, జేసీబీలు ఇండ్లను › 6వ పేజీలో

# ఫిరాయింపు ఎమ్మెల్యేలకు నోటీసులు

లిఖితపూర్వక వివరణ కోరిన అసెంబ్లీ కార్యదర్శి

పార్టీ మారిన నేతలకు సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో లేఖలు

ఎప్పటిలోగా సమాధానమివ్వాలో ఆ నోటీసులో లేదు: కడియం


సుప్రీం వ్యాఖ్యలు, నోటీసులతో గోడదూకిన ఎమ్మెల్యేల్లో దడ

వేం నరేందర్‌రెడ్డితో సమావేశం.. సీఎంను కలిసే యత్నం విఫలం



హైదరాబాద్, ఫిబ్రవరి 4 (నమస్తే తెలంగాణ): బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలకు సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం శాసనసభ కార్యదర్శి వీ నర్సింహాచార్యులు నోటీసులు జారీచేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై ఫిరాయింపుల నిరోధక చట్టం ప్రకారం అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి న్యాయస్థానాలను ఆశ్రయించిన సంగతి తెలిసిందే. సుప్రీంకోర్టు ఇటీవల చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో అసెంబ్లీ కార్యదర్శి మంగళవారం నోటీసులు జారీచేయటం చర్చనీయాంశమైంది. బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణ అమలు › 6వ పేజీలో

## సీఎంగారూ.. నన్ను బతికించండి!



రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వకుంటే బతుకుడు కష్టమే

మీరు చేసే ఆలస్యం నన్ను చావుకు దగ్గర చేస్తున్నది

నా కిడ్నీలు పాడైనయ్.. డయాలసిస్‌కు డబ్బుల్లేవు › 10

దవాఖానలో హెల్త్‌కార్డు చెల్లుబాటు కావడం లేదు

ముఖ్యమంత్రికి రిటైర్డ్ ఏఎస్ఐ నారాయణ్‌సింగ్ లేఖ

రిటైర్డ్ ఉద్యోగుల పాలిట శాపంలా సర్కార్: హరీశ్